


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం





•సంపుటి : 4 •సంచిక : 264 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ సోమవారం 21 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# 'రియల్'వ్యాపారులకు రేవంత్ భరోసా..

# హైడ్రాపై క్లారిటీ ఇచ్చేశారుగా..!

**అక్షర విజేత తెలంగాణ** గత కొన్ని నెలలుగా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. ఎక్కడికక్కడ ప్లాట్ల విక్రయాలు, ఫ్లాట్ల అమ్మకాలు నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. దాంతో ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఆదాయం కోల్పోయింది. హైదరాబాద్ నగరం, చుట్టు పక్కల ప్రాంతాల్లోని చెరువులు, కుంటలను కాపాడేందుకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా వెలసిన కట్టడాలను కూల్చడమే లక్ష్యంగా రేవంత్ హైడ్రా ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో వైపరీత్యాల వల్ల హైదరాబాద్‌కు ఎలాంటి ప్రమాదం రాకూడదని ఆయన ముందస్తు ఆలోచనతో హైడ్రాను అమల్లోకి తెచ్చారు. దీనికి సీరియన్ ఐపీఎస్ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించారు. హైడ్రా అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోని అక్రమ కట్టడాలను కూలుస్తోంది. ఈ కూల్చివేతల్లో పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు, పెద్ద పెద్ద భవంతులు, విల్లాలు సైతం ఉన్నాయి. కోట్లాది రూపాయలు పెట్టి కొన్న విల్లాలు సైతం నేలమట్టం అయ్యాయి. అన్ని పర్మిషన్లు ఉన్నాయనుకొని కొనుగోలు చేసిన భవనాలు చివరకు హైడ్రా చేతిలో నేలమట్టం కాకతప్పలేదు. వందలాది సంఖ్యలో ఇళ్లను తొలగించడంతో అందరిలోనూ భయం మొదలైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్ల మోసాల వల్ల చాలా మంది కోట్లాది రూపాయలను నష్టపోయారు. హైడ్రా చర్యలతో ప్రజలు ఇప్పుడు ఆస్తులు కొనుగోలు చేసేందుకు భయాందోళనకు గురవుతున్నారు. దాంతో కంప్లీటుగా నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. ఆస్తులు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎవరూ ముందుకు రావడంలేదు. ఫలితంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా ఆందోళనలో పడిపోయారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ అప్పీల్ చేశారు. రియల్ వ్యాపారులకు భరోసానిచ్చారు. రేవంత్ ఆదేశాల మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రెస్‌మీట్ పెట్టారు. హైడ్రాపై పూర్తి స్పష్టతనిచ్చారు. చట్టబద్ధమైన అనుమతులతో వెంచర్లు ఏర్పాటు చేసుకున్న వారికి ఎలాంటి భయాందోళన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. చెరువుల వద్ద అనుమతులు ఉన్నా.. నిర్మాణాలు కూల్చివేస్తారని అనవసర ప్రచారం చేస్తున్నారని తెలిపారు. చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉంటే వారి జోలికి రామని చెప్పారు. సీఎం రేవంత్ ఆదేశాల మేరకు హైడ్రా కట్టుబడి పనిచేస్తున్నదని వివరించారు. మరోవైపు ఈ అంశంపై సీఎం రేవంత్ కూడా క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలను, నాలాలను కబ్జా చేసిన వారికి మాత్రమే హైడ్రా ఓ భూతంలాంటిదని చెప్పుకొచ్చారు. వారి పట్ల హైడ్రా ఓ అంకుశంలా పనిచేస్తుందన్నారు. కేటీఆర్, హరీశ్ రావులు వారి ఫాంహౌజ్‌లను కాపాడుకునేందుకే పేదలను అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీయడానికి, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మూలాలను ప్రశ్నార్థకం చేయడానికి చూస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, హైడ్రా కమిషనర్ ఎట్టకేలకు కూల్చివేతలపై ఓ క్లారిటీ ఇవ్వడంతో రియల్ వ్యాపారుల్లో కొంత వరకు భరోసా వచ్చింది. ఇటు ప్రజల్లోనూ ఉన్న అనుమానాలు తొలగినట్లుగా తెలుస్తోంది.




## పొంచి ఉన్న తుఫాను ముప్పు..

## తెలంగాణలో కొనసాగనున్న వానలు..!



**అక్షర విజేత తెలంగాణ** తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. దాని ప్రభావంతో రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 22 నాటికి పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 23వ తేదీ నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై తుఫానుగా మారుతుందని పేర్కొంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది.పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు తీరప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉందని వివరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడేందుకు అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 25 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది.

## భక్తులతో కిటకిటలాడిన కొమురవెల్లి మల్లన్న ఆలయం




**అక్షరవిజేత చేర్యాల, అక్టోబర్ 20 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 10వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీశర్మ తెలిపారు. "నివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు.

# భరోసాను తుంగలో తొక్కిన కాంగ్రెస్.

**-వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్**

**-కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రాలలో ఆందోళనలు.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి జిల్లా వివిధ మండల కేంద్రాలలో వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యకు నిరసనగా ఆదివారం మండల కేంద్రాలలో బిఆర్ఎస్ శ్రేయులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు వానాకాలం సీజన్‌లో రైతుల భరోసాను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు రైతుబంధును పూర్తిగా తొలగించే కుట్రలో చేస్తున్నారని భాగంగానే కొత్త మార్గదర్శకాలు రైతు భరోసా పేరుతో డ్రామాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు రైతులకు తెలిసేలా నిరసన చేపడుతున్నామని అన్నారు . కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు రైతులకు కష్టాలు మొదలయ్యాయి అని అన్నారు రైతుబంధుకి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వానాకాలం రైతు భరోసాను దూరం చేసి, రైతుల నోళ్లలో బురద జల్లారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసం ప్రజలు గ్రహిస్తున్నారని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటివరకు హామీలు అమలు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే రైతు భరోసాను అమలుపరిచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతాంగానికి వానాకాలం భరోసా ఇవ్వాలని, కోరారు

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

**-వానకాలం రైతు భరోసా నిధులను వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలి...**

**-మొగుళ్ళ పల్లి మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు.**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండల కేంద్రం లో బి అర్ ఏస్ పార్టీ ఆద్వర్యం లో కేటి అర్ ఆదేశాల మేరకు బి అర్ ఏస్ పార్టీ మండల అధ్యక్షుడుబల్గూరి తిరుపతిరావు నేతృత్వంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల్గురి తిరుపతిరావు మాజీ జెడ్పిసి జోరుక సదయ్య చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ 420 హామీలతో ప్రజలను రైతు భరోసా రైతు రుణమాఫీ రైతుబంధు పేరుతో రైతులను రెండు లక్షల ఉద్యోగాల పేరుతో
విద్యార్థులను మభ్యపెట్టి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువునా అందరిని మోసగిస్తుందని రైతు భరోసా నిధులను వెంటనే రైతుల అకౌంట్లో వేయాలని మహాలక్ష్మి పథకంలో భాగంగా 2500 ఇప్పటివరకు ఇచ్చిన పాపాన పోలేదన్నారు రైతు లేనిదే రాజ్యం లేదని కేసీఆర్ రైతుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడితే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకపోగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు ఇప్పటికైనా రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి సిల్ల గ్రామ మాజీ సర్పంచ్ నైనా కంటి ప్రభాకర్ రెడ్డి. బిఆర్ ఏస్ పార్టీ జిల్లా నాయకులు నరహరి వెంకట్ రెడ్డి. కోరికి శాల మాజీ సర్పంచ్ దానవెన రాములు (సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు) వివిధ గ్రామాల సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతులకు పెట్టుబడి సహాయాన్ని ఎగ్గొడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం**

**-ఎన్నికల సమయంలో ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉండి పోరాటం చేస్తూనే ఉంటుంది**

**-బి ఆర్ ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలో రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని బి ఆర్ ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా మోసం చేస్తుందని అన్నారు. స్వయానా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మోసం చేస్తుందని ఘాటుగా స్పందించారు. రైతులకు పెట్టుబడి సహాయాన్ని ఇవ్వకపోతే రైతులు ఈ ప్రభుత్వాన్ని క్షమించబోరని అన్నారు. రైతుల పక్షాన అన్ని విధాలుగా పోరాటం చేయడానికి బి ఆర్ ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులకు మోసం చేసిన పార్టీ ని వచ్చే స్థానిక ఎన్నికల్లో బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు యాత్ర గౌడ్, యువ నాయకుడు జైపాల్ రెడ్డి, లక్ష్మయ్య, చాకలి పెంటయ్య, ధర్మాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పట్లోళ్ల మహిపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నన్నే ఆశప్ప, మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ ధ్వంసం మిషన్ భగీరథ నీళ్లు బంద్

**- గుంతలు తొవ్వుతుండగా పైపులైన్ ధ్వంసం..**

**- నీటి కోసం గ్రామస్తులు తిప్పలు**



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మండలం వీరారం గ్రామానికి మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఫారెస్ట్ అధికారులు గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా గుంతలతో తొవ్విస్తున్నారు. జెసిబి ద్వారా ఇష్టానుసారంగా గుంతలు తీస్తుండడంతో మిషన్ భగీరథ పైపులైను ధ్వంసం చేశారు. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జూన్, జూలై నెలల్లో నాటవలసిన మొక్కలను సమయంగానీ సమయం అక్టోబర్ నెలలో నాటుతుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారుల సమక్షంలో పైప్ లైన్ గుర్తించి జాగ్రత్తగా గుంతలతోవాల్సింది. కానీ ఇస్తానుసారంగా జెసిబి ద్వారా గుంతలు తవ్వుతుండడంతో పైపు లైన్ ధ్వంసమై వీరారం, తుమ్మల చెరువు తండా తదితర గ్రామాలకు నేటి సరఫరా కావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటీ సరఫరా అంతరాయం లేకుండా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మాల మహానాడు వాల్ పోస్టర్ రిలీజ్

**-27న నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి**

**-మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్**



అక్షర విజేత నాగర్ కర్నూలు ఈనెల 27న నాగర్ కర్నూలు జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు అధ్యక్షుడు బి వెంకటేష్ అన్నారు. ఆదివారం వికారాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర వాల్ పోస్టర్ రిలీజ్ చేశామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి వెంకటేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయాల గురించి ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లాలో మాలల ఆత్మ గౌరవ సభ నిర్వహించడం జరుగుతుందని, వికారాబాద్ జిల్లాలోని మాలలందరూ ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు వికారాబాద్ జిల్లా జర్నల్ సెక్రెటరీ మాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు, జిల్లా ప్రధాన సలహాదారులు వసంత్ కుమార్, ప్రేమ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎల్ శ్రీనివాస్, టీ ప్రభాకర్, రాములు, బాలరాజ్,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది

**-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన చదువు అన్నారెడ్డి**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: దేవుళ్ళ మీద ఒట్లు వేసి ఓట్లు అడిగిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు రుణమాఫీపై ధ్యాస లేదని, సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టు వేస్తే ఆ దేవుళ్లే భయపడుతున్నాయని, ఇంత దివాలకోరు, దగాకోరు ప్రభుత్వాని ఎక్కడా చూడలేదని, రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలయ్యే వరకు రైతుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ తరపున నిరసనలు, ఆందోళనలు, పోరాటాలు చేస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని సర్పంచుల ఫోరం మొగుల్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పచ్చి అబద్ధాలు చెబుతూ..ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందే తప్పా..ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయిందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# చీకటి బతుకుల్లో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయశంకర్ భూపాలపల్లి జిల్లా :మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ ఉచిత కంటి పరీక్షలకు సుమారు 150 మంది ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకోగా అందులోని 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉందని కంటి వైద్య నిపుణులు డాక్టర్ పూజారి దత్తాగౌడ్ నిర్ధారించారు. ఈ సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మాట్లాడారు. కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని త్వరలో కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని తెలియజేశారు. అలాగే కంటి సమస్యలతో బాధపడేవారు ఎవరైనా ఉంటే ఈ ఫోన్ నెంబర్ ను 9391075767 సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి జయశంకర్ ఫౌండేషన్ మొగుళ్ళపల్లి మండల ప్రెసిడెంట్ నేర్పటి అశోక్, వైస్ ప్రెసిడెంట్ మంగళపల్లి శ్రీనివాస్, రేగొండ మండల ఇంచార్జ్,:ఆకుల ప్రతాప్, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, నేర్పటి శ్రీనివాస్, జన్నే సదానందం, ,శంషీర్, కేశెట్టి రమేష్ పాల్గొన్నారు.

## ఓపెన్ నేషనల్ కరాటే టైక్వాండో ఛాంపియన్ ట్రోఫీ గెలుచుకున్న కుమితే ఖుషి శర్మ కి శుభాకాంక్షలు

- ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత,నంగునూర్:-** ఓపెన్ నేషనల్ కరాటే మరియు టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024ని బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ 1, 2024న నిమ్మల ఏసీ కన్వెన్షన్ హైదరాబాద్ లో నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌లో 8 కంటే ఎక్కువ రాష్ట్రాల నుండి మరియు దాదాపు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు అండర్ 55 వెయిట్ కేటగిరీ కుమితే ఖుషీ శర్మ గ్రాండ్ ఛాంపియన్ ట్రోఫీని వంగ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఖుషి శర్మ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఛాంపియన్ షిప్ సహకరించిన వంగ రాజేశ్వర్ రెడ్డి కి కోచ్ ఎన్ దేవేందర్ గౌడ్ ధన్యవాదములు తెలిపారు.

## ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానించిన గ్రామస్తులు



**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలకేంద్రంలో పేద మధ్య తరగతికి చెందిన యువతకు ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక పెద్ద కల అని ఎన్ని సమస్యలు ఎదురైనా ఉద్యోగ సాధన క్రమంలో సమస్యలను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గ్రామీణ యువతకు పెద్ద సవాలుగా ఉంటుంది అని అలాంటి కష్టాలు ఎన్ని ఎదురైనా, అవంతరాలు అధిగమించి 2024 డీఎస్సీలో పేద మధ్య తరగతి, వ్యవసాయ ఆధారిత కుటుంబానికి చెందిన వారు పరీక్షలు రాసి వారి ప్రతిభ నిరూపించుకున్న , కృష్ణ మండలం హిందూపూర్ కు చెందిన జ్యోతి, మరియు సోమనాథ్ కు గ్రామస్తులందరూ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో హిందూపూర్ కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు

## న్యూ హెూప్ హాస్పిటల్ లో ఉచిత ఓపి క్యాంప్ సేవలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**అక్షర విజేత బాన్సువాడ** : బాన్సువాడ పట్టణంలోని న్యూ హెూప్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత ఓపి క్యాంప్ సేవలను ప్రారంభించిన బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ హెూప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఒక నెల వరకు ఉచిత ఓపి క్యాంప్ సేవలు నిర్వహించడం అభినందనీయమైన విషయమని తెలిపారు. ఈ క్యాంపు ను బాన్సువాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ సెక్రెటరీ యండి. దావూద్, డాక్టర్ రామ్ షరన్, (యండి. ఫిజిషియన్) హెూప్ హాస్పిటల్ యజమాని మహమ్మద్ హబీబ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల ధ్వంసం వెనుక దాగి ఉన్న కుట్ర ను వెలికి తీయాలి



**అక్షర విజేత పెబ్బేర్** హిందూ వాహిని సికింద్రాబాద్ లోని హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే ముత్యాల అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి. హిందూ వాహిని వనపర్తి జిల్లా యువ వాహిని ప్రముఖ్ చింతకాయల సురేష్

పెబ్బేరు పట్టణ కేంద్రం సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో నిర్వహించిన రాస్తారోకో లో మాట్లాడుతూ తెలంగాణ లోని రాష్ట్రం ప్రభుత్వం హిందువుల పై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని అని ఇతర మతస్థులకు ఇచ్చే గౌరవ మర్యాదలు హిందువులన్నా హిందూ దేవాలయాల పైన కనీసం గౌరవం కానీ ,రక్షణ కానీ కాంగ్రెస్స్ ప్రభుత్వం ఇవ్వడం లేదు

హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే ఈ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భాగ్యనగర్ లోని పలు చోట్ల వరుసగా ఆలయాల్లో ఉన్న విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు

మత సామరస్యానికి దెబ్బ తీయడానికి ఈ కుట్ర పన్నారు అంతే కాదు సంతోష్ నగర్ లోని రక్షపురం లో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు, ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన దుర్గ మత విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారు , సికింద్రాబాద్ లోని కుమ్మరి గూడ ముత్యలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేశారు .ఇవన్నీ చేసింది మరో మతానికి చెందిన వారు వీళ్ళందరినీ అరెస్టు చేసి శిక్ష వేయక మతిస్థిమితం లేదు అని కేసు ను నిర్వీర్యం చేస్తున్నారు

హిందువుల సహనాన్ని పరీక్షిస్తే చూస్తూ ఊరుకునేది లేదని,ఇలాంటి దాడులకు పాల్పడ్డ నిందితులను,మరియు ఈ సంఘటకి కారణమైన మెట్రో పోలిస్ హెూటల్ యాజమాన్యం పైన ఇంగ్లీష్ హౌస్ పేరుతో వివిధ రాష్ట్రాల నుండి 200 మంది ముస్లిం యువకులను తీసుకొని వచ్చి హిందువుల పై ఎలా దాడులు చేయాలి అని శిక్షణ ఇచ్చిన మునవర్ జామ పైన కూడా కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్రం లో దేవాలయ పై జరుగుతున్న దాడులను చూస్తుంటే ఏదో కుట్ర జరుగుతుంది.దాన్ని నిఘా సంస్థలు ఈ కుట్రల వెనకాల ఏ శక్తి ఉన్నదో అని వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు

## హిందువులపై పక్షపాత ధోరణి హిందూ దేవాలయాల ధ్వంసం వెనుక దాగి ఉన్న కుట్ర ను వెలికి తీయాలి

**అక్షర విజేత పెబ్బేర్** హిందూ వాహిని సికింద్రాబాద్ లోని హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే ముత్యాల అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి. హిందూ వాహిని వనపర్తి జిల్లా యువ వాహిని ప్రముఖ్ చింతకాయల సురేష్

పెబ్బేరు పట్టణ కేంద్రం సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో నిర్వహించిన రాస్తారోకో లో మాట్లాడుతూ తెలంగాణ లోని రాష్ట్రం ప్రభుత్వం హిందువుల పై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని అని ఇతర మతస్థులకు ఇచ్చే గౌరవ మర్యాదలు హిందువులన్నా హిందూ దేవాలయాల పైన కనీసం గౌరవం కానీ ,రక్షణ కానీ కాంగ్రెస్స్ ప్రభుత్వం ఇవ్వడం లేదు

హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే ఈ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భాగ్యనగర్ లోని పలు చోట్ల వరుసగా ఆలయాల్లో ఉన్న విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు

మత సామరస్యానికి దెబ్బ తీయడానికి ఈ కుట్ర పన్నారు అంతే కాదు సంతోష్ నగర్ లోని రక్షపురం లో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు, ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన దుర్గ మత విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారు , సికింద్రాబాద్ లోని కుమ్మరి గూడ ముత్యలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేశారు .ఇవన్నీ చేసింది మరో మతానికి చెందిన వారు వీళ్ళందరినీ అరెస్టు చేసి శిక్ష వేయక మతిస్థిమితం లేదు అని కేసు ను నిర్వీర్యం చేస్తున్నారు

హిందువుల సహనాన్ని పరీక్షిస్తే చూస్తూ ఊరుకునేది లేదని,ఇలాంటి దాడులకు పాల్పడ్డ నిందితులను,మరియు ఈ సంఘటకి కారణమైన మెట్రో పోలిస్ హెూటల్ యాజమాన్యం పైన ఇంగ్లీష్ హౌస్ పేరుతో వివిధ రాష్ట్రాల నుండి 200 మంది ముస్లిం యువకులను తీసుకొని వచ్చి హిందువుల పై ఎలా దాడులు చేయాలి అని శిక్షణ ఇచ్చిన మునవర్ జామ పైన కూడా కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్రం లో దేవాలయ పై జరుగుతున్న దాడులను చూస్తుంటే ఏదో కుట్ర జరుగుతుంది.దాన్ని నిఘా సంస్థలు ఈ కుట్రల వెనకాల ఏ శక్తి ఉన్నదో అని వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు.

# అకాల వర్షాలతో పాడైపోయిన పత్తి పంట

**- తెల్ల బంగారంగా పిలువబడే పత్తి దిగుబడి అంతంత మాత్రమే**

**-ఈసారి రైతుల నుండి సి సి ఐ కొనుగోలు లేనట్లేనా?**

**- అకాల వర్షానికి ఎకరానికి సుమారు 4 నుండి 5 క్వింటాల్ల నష్టం**

**-సిసిఐ కొనుగోలు లేకపోవడంతో దళారులదే ఇష్టారాజ్యం**

**- మద్దతు ధర కంటే 2 వేల రూపాయల వరకు తక్కువగా కొంటున్న దళారీలు**

**-సిసిఐ కొనుగోలు చేయకపోవడంతో గత్యంతరం లేక దళారులకు అమ్ముతున్న రైతులు**



**అక్షర విజేత, తాండూరు** వికారాబాద్ జిల్లా లోని తాండూర్ నియోజకవర్గంలో అకాల వర్షాలతో రైతుల పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. తాండూర్ నియోజకవర్గంలోని ఇలాంటి బంజరభమైన పత్తి పంట పండుతుందని రైతు రోజుకు తెల్ల బంగారం అని పిలవబడే పత్తి పంటపై మక్కువ చూపిస్తున్నారు.

కానీ ఈసారి సీజన్ మొదట్లో కొత్త విత్తనాలు వేసేందుకు అనువైన వర్షాలు కురువకపోవడంతో పత్తి మొక్కలు ఏపుగా పెరగలేకపోయాయి.విత్తనాలు వేసిన వర్షాలు లేకపోవడంతో రెండు మూడు సార్లు వేయాల్సి పరిస్థితి ఏర్పడిందని వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆ తర్వాత విపరీతమైన వర్షాలు కురవడంతో

పత్తి పూత, కాయ కొమ్మలు నీటిలో నాని తెగులు సోకి దెబ్బతిన్నాయి.

ఈ పరిస్థితుల్లో దిగుబడి ఆశించిన స్థాయిలో వచ్చే పరిస్థితి లేదని రైతులు మాపోతున్నారు. దీంతోపాటు ఈసారి విత్తనాలు ధర లు ఎరువుల ఖర్చు పెరిగి తడిసి ముద్దయింది.

పత్తి పంటపై శ్రద్ధ చూపని ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాల జాడలేదు .....?

రైతు సోదరులు మాత్రం సీసీఐ కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూపు తో ఉన్నారు.

ప్రభుత్వం సిసిఐ కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేటు దళారీలకు వరంగా మారింది. మొన్నటి వరకు రూ. ఎనిమిది వేల నుండి పదివేల పలికిన పత్తి ధర క్రమంగా తగ్గుతూ వస్తుంది.

దళారీలు నోటి పాటే ధర నిర్ణీతం....?

ప్రస్తుతం దళారీలు పత్తి నాణ్యతను బట్టి వారి నోటి పాటే ధర రూ.5000 నుండి 6500 వరకు మాటగా ధర నిర్ణయించడం దళారీలు దందా నియోజకవర్గంలో కొనసాగుతుంది.

ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పత్తి రైతుని ఆదుకోవాలని తాండూరు నియోజకవర్గ పత్తి రైతులు సోదరులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వం ముందుకొచ్చి సీసీఐ కొనుగోలు ప్రారంభించాలని ఒక క్వింటాలు రూ. 10000 నిర్ణయించాలని



# పిట్లం మండల ఉపాధి హామీ నూతన ఏపీఓగా మహేష్



అక్షర విజేత పిట్లం  కామరెడ్డి జిల్లా పిట్లం మండల ఉపాధి హామీ నూతన ఏపీవోగా మహేష్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించినట్లు పిట్లం మండల ఎంపీడీవో కమలాకర్ తెలిపారు.కామారెడ్డి జిల్లా గాంధారి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఎపివోగా విధులు నిర్వహించి పిట్లంకు బదిలీపై ఇక్కడకు వచ్చారు.పిట్లం ఉపాధి హామీ ఏపీవోగా విధులు నిర్వహించిన శివకుమార్ నిజాంసాగర్ మండలనికి బదిలీపై వెళ్లారని ఎంపీడీవో తెలిపారు.

# దేశం మీద ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకోవాలి

**-బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి భారతదేశం మీద ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు ఎం రమేష్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని అవుసు పల్లి గ్రామంలో బిజెపి పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ వివేకానంద రెడ్డి ధారూర్ మండలం కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపైగుంతలు పూడ్చిన గోపాలపురం పోలీసులు

**-పోలీస్ సిబ్బందిని అభినందిస్తున్న వాహన చోధకులు**





అక్షర విజేత,గోపాలపురం గోపాలపురం జాతీయ రహదారిలో రోడ్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని గోపాలపురం ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు . ఈ మేరకు ఆదివారం. నేషనల్ హైవే 516 పై ప్రమాదకరంగా మారిన గుంతలను పోలీసులు పూడ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూవాహనదారులు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలన్నారు. వేగం అత్యంత ప్రమాదకరమని, నిదానించి వాహనాలు నడపాలని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ పాటించనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బి ఆర్ఎస్ నాయకులు

**-మండల అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో**



అక్షర విజేత కొండపాక కొండపాక మండలం వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేశారు, ఆదివారం నాడు వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో, బి.ఆర్.ఎస్ కార్య నిర్వహణ అధ్యక్షుడు కె తారక రామారావు మరియు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పిలుపుమేరకు రైతులకు రైతు భరోసా 15 వేల రూపాయలు పంట సహాయం వెంటనేరైతుల అకౌంట్లో వెయ్యాలని, రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతులకు రైతు సహాయం కింద బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ రైతుబంధు పేరిట రైతులకు పెట్టుబడి కి ఎకరానికి 10000 రూపాయలుఇచ్చాడు,హైడ్రా,మూసికి లేని కమిటీలు, రైతు పెట్టుబడి ఆర్థిక సహాయానికి కమిటీలు వేసి కాలయాపన చేయడం సరికాదని,వెంటనే రైతులకు వానాకాలం రైతు భరోసా 15వేల రూపాయల పెట్టుబడి సహాయని రైతుల అకౌంట్లో వెయ్యాలని నూనె కుమార్ యాదవ్ అన్నారు వెలికట్ట ఎక్స్ రోడ్ల వద్ద ధర్నా నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు,మండల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం కావాలి

**-ఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ చంద్రశేఖర్ .**



అక్షరవిజేత తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు గ్రామంలో ఇండియా శ్రీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్ బి ఐ ఆర్ ఎస్ టీ ఐ వారి సహకారంతో వ్యాపార అభివృద్ధి నైపుణ్యం శిక్షణలో శిక్షణ పొందిన దివ్యాంగులకు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్బిఐ ఆర్సెటీ డైరెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం అవ్వాలి అందుకు ఎస్బిఐ ఆర్సెటీ నుండి శిక్షణ ఇవ్వడము లోన్ల కొరకు దరఖాస్తులను సిఫారసు చేయటము జరుగుతుందన్నారు కావున విద్యార్థులు తమ కాళ్ళపై నిలబడి ఆర్థికంగా ఎదగడానికి మామూలుగా సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎనేబుల్ ఇండియా తెలంగాణ రాష్ట్ర మేనేజర్ కొత్త మల్లికార్జున్ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపారు అలాగే వ్యాపార అభివృద్ధిలో దివ్యాంగులు ఎదగటానికి కావలసిన సహకారాన్ని అందిస్తామన్నారు అదేవిధంగా ఎస్ ఆర్ డి ఎస్ సంస్థ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ దివ్యాంగులు కుటుంబానికి భారం కాకుండా వారే కుటుంబానికి ఆధారం అవ్వాలందుకోసం తమ సంస్థ నుండి కావలసిన సహకారాన్ని అలాగే దాతల నుండి బ్యాంకుల నుండి వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు

ఈ కార్యక్రమంలో జీఎస్సిఓ మల్లికార్జున్ మాట్లాడుతూ తిరుమలయపాలెం మండలంలో ఉన్న దివ్యాంగులందరికీ చక్కటి శిక్షణ ఇచ్చినందుకు ఎస్బిఐ ఆర్సెపి వారికి ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో శిక్షణలో పాల్గొన్న 30 మంది వికలాంగులు అలాగే ఎనేబుల్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.

# వాస్తవాలు రాస్తే జర్నలిస్టులపై దాడులు చేయటం సిగ్గుచేటు.....

**-విలేకరులపై దాడులను ఖండించాలి, -జాతీయ వినియోగదారుల మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పల్నాటి ప్రశాంత్ కుమార్**



అక్షర విజేత / మణుగూరు నిరంతరం ప్రజల కోసం తమ కలాన్ని అక్షరాలుగా మార్చుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిజాలను వెలికితీసే జర్నలిస్టుల పై కొందరు దుండగులు, అరాచక శక్తులు దాడులు చేయడం సిగ్గుచేటని , జాతీయ విని యోగదారుల మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పల్నాటి ప్రశాంత్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విలేకరులతో మాట్లాడారు.ఇల్లెందులో జర్నలిస్టు నిట్టా సుదర్శన్(ఆదాబ్ రిపోర్టర్)పై గురువారం రాత్రి కొంతమంది దుండగులు మారణాయుధాలతో కాపుకాసి ఆయనపై తీవ్రంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచికలో భారత్ స్థానం ఏటేటా దిగజారిపోతున్నదని , పాత్రికేయులు స్వేచ్ఛగా విధినిర్వహణ చేయలేని దారుణ పరిస్థితులలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లాలో జర్నలిస్టులపై నానాటికీ దాడులు , తప్పుడు కేసులు పెరిగిపోతున్నాయన్నారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని , దాడులు పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకోవాలని పల్నాటి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తు వాస్తవాలను వెలుగులోకి తేస్తే జీర్ణించుకోలేక జర్నలిస్టుల పై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని అలాంటి మీడియా జర్నలిస్టుల పైన దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అక్రమ వ్యాపారులు వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అక్కడక్కడ ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, రోజు రోజుకూ దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. జర్నలిస్టుపై దాడికి పాల్పడిని వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.....

# ఆర్టీసీ కండక్టర్ ప్రసాదరావుకు శ్రీశ్రీ కళావేదిక సన్మానం.



అక్షర విజేత , గోపాలపురం గోపాలపురం మండలం వేళ్ళ చింతలగూడెం గ్రామానికి చెందిన ఆర్టీసీకండక్టర్ గా జంగారెడ్డిగూడెం డిపోలో పనిచేస్తున్న డాక్టర్ కౌలూరి. ప్రసాదరావుకి శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ తెలుగు సాహితీకళా జాతరలో కవితా పఠనానికి ఘనంగా సత్కరించారు.అక్టోబర్(19,20 )శని ఆది వారాలలో బుద్దాల కన్వెన్షన్ హాల్ (తాడేపల్లి గూడెం ) లో ఇరవై నాలుగు గంటల నాన్ స్టాప్ కవితా గోష్టి, కళా ప్రదర్శనలు నిర్వహించారు.శ్రీశ్రీ కళావేదిక నుంచిఆహ్వానం, అందుకున్నడాక్టర్.కౌలూరి. ప్రసాదరావు. శాలువా,మెమొంటో, సర్టిఫికేట్, పూలమాల తో ఘనంగా సన్మానించారు.శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ .ప్రతాప్ సారధ్యంలో,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారధి ఆధ్వర్యంలో, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి అధ్యక్షతన సాహితీకళా జాతర కన్నుల పండుగ గాసాగింది.రాష్ట్రం నలుమూలల నుండి మాత్రమే కాక ఇతర రాష్ట్ర తెలుగు కవులు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరై తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు.ఈ సాహితీకళా జాతరకి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల.దుర్గేష్ , తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తన వృత్తిధర్మంనిర్వర్తిస్తూనే, ప్రవృత్తులైన ,సాహిత్యం,చదరంగం లోనూ విశేష కృషి చేయటం అభినందనీయం, ఆర్టీసీ కండక్టర్ కౌలూరి. ప్రసాద్ మరిన్ని సత్కారాలతో, మరిన్ని విజయాలతో ఉన్నత శిఖరాలు అతిరోహించాలని, మండలంలోని పలురాజకీయ నాయకులు, ,గ్రామస్థులు,సహుద్యోగులు, ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం



**- పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి.**

అక్షరవిజేత, కరీంనగర్: ఒకే దేశం ఒకే ఎన్నిక రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మోడీ ప్రభుత్వ ప్రతిపాదన ను దేశ ప్రజానీకం వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు ఆదివారం రోజున ముకుందలాల్ మిశ్రాభవన్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మన కర్తవ్యం అనే అంశంపై కామ్రేడ్ గీట్ల ముకుందరెడ్డి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు ఈ సెమినార్లో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే భాష ఒకే సంస్కృతి ఒకే నాయకుడు అనే నినాదానికి కొనసాగింపుగానే రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే చర్యలకు పూనుకుంటుందన్నారు జమిలి ఎన్నికల వల్ల డబ్బు ఆదా అనడం తప్పని ఇంత పెద్ద ఆర్థిక వ్యవస్థలో అది పెద్ద ఖర్చు ఏం కాదని 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్కు కేంద్రం 466 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేసిందని గుర్తు చేశారు రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని గుర్తు చేశారు జమిలి ఎన్నికలు రావాలంటే అనేక అధికరణలు రద్దు చేయాల్సి ఉంటుందని 83,85,172,174,356 అధికరణలతో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని మరియు ఇతర నిబంధనలు మార్చాల్సి ఉంటుందన్నారు రాష్ట్రాల హక్కులను హరిచివేసే జమిలి ఎన్నికలు సరికాదన్నారు బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని పెరిగిన నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలన్నారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై టాక్సీలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా విపరీతంగా పెరిగాయన్నారు దేశభక్తి పేరుతో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని అన్నారు పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు 2024 ఏప్రిల్ నుండి అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్ 89.40 డాలర్ల నుండి 73.59 డాలర్లకు పడిపోయిందని దాదాపు 18 శాతం మేర తగ్గిందన్నారు కానీ మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు చమురు ఉత్పత్తి కంపెనీలు దేశంలో రిటైల్లో పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించలేదన్నారు పెట్రోల్ డీజిల్ ధరలు అధిక ద్రవ్యోల్బణానికి దోహదపడతాయన్నారు కూరగాయలు ఆహార ధాన్యాలు ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతాయన్నారు పెట్రోల్ డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు మహిళలు చిన్నారులపై దేశవ్యాప్తంగా హింసాత్మక సంఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు

మహిళలపై రోజులో 86 కంటే ఎక్కువ అత్యాచార కేసులు వెలుగు చూడడం విచారకరమన్నారు బాధిత కుటుంబానికి న్యాయ సహాయం అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేయాలన్నారు మహిళలు అనుభవించే హింస వివక్ష అణచివేతలను రూపుమాపేందుకు సమగ్ర చట్టాలు ఆలోచనలు చేయాలన్నారు ఇజ్రాయిల్ కు ఆయుధాల ఎగుమతులపై తక్షణమే నిషేధం విధించాలని డిమాండ్ చేశారు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని సభలు సమావేశాలు సదస్సుల ద్వారా ప్రజానీకానికి వివరిస్తూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు

ఈ సెమినార్ లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్ ఎడ్ల రమేష్ జి రాజేశం శీలం అశోక్ నాయకులు వామన్ రావు రమణ తిరుపతి నాయక్ గజ్జల శ్రీకాంత్ కె అరవింద్ రాయికంటి శ్రీనివాస్ పుల్లెల మల్లయ్య నరేష్ బాషీర సంపత్ రావు లక్కీ తదితరులు పాల్గొన్నారు.

# మానవత స్వచ్ఛంద సంస్థకు ఫ్రీజర్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం

**-కొండేపాటి.వీరకృష్ణ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం**

అక్షర విజేత, గోపాలపురం . మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలకు సహాయం చేయుటకు దాతలు ముందుకు రావాలని మండల మానవతా చైర్మన్ జొన్నలగడ్డ. రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం శాఖకు, ఫ్రీజర్ ఏర్పాటుకు చిట్యాల గ్రామానికి చెందిన కొండేపాటి వీర కృష్ణ జ్ఞాపకార్థం మనవళ్ళు, మనవరాలు కొండేపాటి. వీర వెంకట సతీష్ కుమార్, కొండేపాటి. వీర వెంకట ప్రదీప్ కృష్ణ, (యు ఎస్ ఏ)ముత్యాల ఉదయ్ శంకర్ నాగ్, ముత్యాల జయ పట్టాభి రామన్న , చింతపల్లి రాధిక( యు ఎస్ ఏ.) ఆర్థిక సహాయముతో కొండేపాటి .రత్నాజీ చౌదరి, దేవి పుష్పావళి దంపతులు ద్వారా 80 వేల రూపాయలచెక్కునుమానవత చైర్మన్ జొన్నలగడ్డ. రాంబాబు అందించారు. కార్యక్రమంలో చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ మానవత సంస్థకు సహాయం చేయటానికి అనేకమంది దాతలు ముందుకు రావాలని, అనేక సేవా కార్యక్రమాలు శాంతి రథాలు, ఫ్రీజర్లు, రక్తదానం, చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సహాయం, వికలాంగులకు, అనాధలకు, యాక్సిడెంట్లకు గురైనటువంటి వారిని , ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుట,అనేకమందికి ఆర్థిక సహాయం అందించడానికి, ఎంతగానో ఈ సంస్థ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోగడా.జోగేంద్ర ప్రసాద్, రాధాకృష్ణ, (ఎల్ఐసి), జుత్తిగ వెంకట్, కుక్కల. కీర్తి కుమార్, సీఆర్పీ కొయ్య .నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.ఎం.పి అబ్బాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షర విజేత మరిపెడ:- స్థానిక చిన్న గూడూరు మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు షేక్ అబ్బాస్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘ మండల అధ్యక్షులు దేశ గాని కృష్ణ ,మండల కార్యదర్శి బీసు మల్లేశం, కోశాధికారి గంధసిరి శ్రీపాల్, చేతుల మీదుగా అబ్బాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అబ్బాస్ గ్రామంలో అనేకమంది పేదలకు తన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకుని ప్రజల మన్నలను పొందారు. వారు లేకపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ఆర్.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాంపల్లి లింగన్న, రేసు వెంకన్న, మాచర్ల ఉపేందర్ ,సుధ గాని నాగేష్, హరీష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై టీఆర్ఎస్ పార్టీ నిరసనలు



అక్షర విజేత ఎర్రుపాలెం: రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతుల కందాల్సిన వర్షాకాల రైతు భరోసా నేటి వరకు అతిగతి లేదని ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎర్రుపాలెం మండలం పరిధిలోని మీ నవోలు సెంటర్లో ఆదివారం రైతులతో కలిసి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నిరసనను ఉద్దేశించి పంబి మాట్లాడుతూఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని బూటకపు వాగ్దానాలు చేసి వాటిని రైతులకి అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండామోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అండదండగా ఉండి రైతు భరోసా ఇచ్చేవరకు మా నిరసనలు,పోరాటాలు ఆపమని రేవంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి శీలం కవిత,పెద్ద గోపవరం మాజీ ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు, దేవరకొండ రవి,గద్దల శ్రీనివాసరావు,యాకోబు, బాలరాజు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్దే తన ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రూ. 8 కోట్ల 6 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ముందుగా గణపురం మండలం ధర్మారావుపేట గ్రామం నుండి అప్పయ్యపల్లి వరకు(వయా నగరంపల్లి) రూ.400 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులకు రూ. 25 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల ఇరిగేషన్ శాఖలో ఏఈఈ గా ఉద్యోగం పొందిన ఇదే గ్రామానికి చెందిన కాంతాల రాజశేఖర్ రెడ్డి, డిఎస్సి -2024 లో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం పొందిన పెంచాల మౌనిక - రమేష్ లను ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం చిట్యాల మండలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి బావుసింగ్ పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.106 లక్షలతో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, బావుసింగ్ పల్లి గ్రామం నుండి ముచినిపర్తి వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులకు రూ. 150 లక్షలతో శంకుస్థాపన చేశారు. చివరగా ఆర్ అండ్ బీ రోడ్డు నుండి జూకల్ గ్రామము వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ. 125 లక్షలతో శంకుస్థాపన చేశారు. సదరు గుత్తేదారు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అనంతరం చిట్యాల మండలం బావుసింగ్ పల్లి గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుంటుకు స్వప్న డీఎస్సీ - 2024 ఎస్జీటీ టీచర్ గా ఎంపిక అయ్యారు. కాగా, ఈరోజు బావుసింగ్ పల్లి గ్రామ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్వప్న కు శాలువా కప్పి, స్వీటు తినిపించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కు టీచర్ స్వప్న కూడా శాలువా కప్పి పూల బొకేను అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, పిల్లలకు విలువలతో కూడిన విద్య అందించి మంచి పేరు తెచ్చుకోవాలని టీచర్ స్వప్న కు ఎమ్మెల్యే సూచించారు.

# రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ వో సి నీ అందజేసినపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి !!

**-శివంపేట్ మండల పిఏసి ఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి !!**



అక్షర విజేత ,శివంపేట. శివ్వంపేట మండలం కొంతన్ పల్లి గ్రామానికి చెందిన మంగల్ బిక్షపతి అ నా రో గ్య ం తో బాధపడుతున్న నేపథ్యంలో నిమ్స్ ఆసుపత్రిలో పై చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్. ఓ.సీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి శివంపేట్ మండల్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలు చేయాలని



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కాగజ్ నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా వెంటనే అమలు చేయాలని, జీవో 29ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పోలీసులు ఆరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవనగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దొంతిలో క్రికెట్ టోర్నమెంట్ !!

**–ముఖ్య అతిథులుగా పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి!!**



**అక్షర విజేత,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భవన గారి శ్రీనివాస్ క్రికెట్ టోర్నమెంట్
ఏర్పాటు చేయడం జరిగింది. తన సొంత డబ్బులతో ఫస్ట్ ప్రైజ్ గా 17500 సెకండ్ ప్రైజ్ గా పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది . విన్నర్ ప్రైస్ గా తూప్రాన్ రన్నర్ ప్రైస్ గా శభాష్ పల్లి నిలిచారు . బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి , జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ రెడ్డిపల్లి ఆంజనేయులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి , మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం పిఏసిఎస్ చైర్మన్ వెంకటరమణ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్గనైజర్స్ మురళి మరియు చాకలి రాజు, ఇతర క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 13న జరిగిన గొడవలో మరో ముగ్గురు అరెస్ట్




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ పట్టణంలోని ఈఎస్ఐ టర్నింగ్ వద్ద అక్టోబర్ 13 రాత్రి జరిగిన గొడవలో మరో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య తెలిపారు. మాట్లాడుతూ.. ఇది వరకే ఏడుగురిని అరెస్టు చేశామన్నారు. ఈ గొడవలకు బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని త్వరలో బాధ్యులైన ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేస్తామని సీఐ పేర్కొన్నారు.

# బకాయి డీ ఏ లను వెంటనే విడుదల చేయాలి.

**– టీజీబీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాం రాజయ్య.**



**అక్షరవిజేత, మానకొండూర్:**
తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావల్సిన నాలుగు బకాయి డీఏ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టి జి బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాం రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఫీజు రీయెంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ ను కూడా విడుదల చేయాలని కోరారు సకాలంలో విడుదల చేయకపోవడంతో నిరుపేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తద్వారా ఆ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల కోసం వారి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల కలలను నిర్వీర్యం చేశారు.ఉద్యోగులకు ఉపాధ్యాయులకు సంబంధించిన డీఏలను
సకాలంలో అందజేయకపోవడంతో ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర కలత చెందారు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపాలని వారి కలలను సాకారం చేయాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ఈ రకంగా రాం రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

# పెబ్బేర్ మండల గౌడ సంఘం కమిటీ ఏర్పాటు



**అక్షర విజేత పెబ్బేర్** వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వరంలో పెబ్బేరులో ఈరోజు నూతనంగా పెబ్బేరు మండల గౌడ సంఘం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది .
ఈ యొక్క కార్యక్రమంలో ఈరోజు వనపర్తి జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యతగా ఉండాలి కులస్తుల అభివృద్ధి కోసం నూతన కమిటీ కృషి చేయాలని త్వరలోనే పెబ్బేరు మండల కమిటీలో కొంత నిధి ఏర్పాటు చేసి పేదల కోసం సహాయం చేస్తామని చెప్పడం జరిగినది.. మాలపల్లి రామన్ గౌడ్.వనపర్తి జిల్లా గౌడ సంఘం సలహాదారులు మాట్లాడుతూ పాపన్నన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పాపన్న చరిత్రను చదవాలని పాపన్న ముఖచిత్రాన్ని మొదటి పేజీలో ఇంగ్లీష్ వారు వేయడం అభినందనీయం పాపన్న ఎన్నో విజయాలు ఎన్నో కోటలను జయించడం జరిగినది వారిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పడం జరిగినది వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుసశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న అందరివాడు 370ఏళ్ల క్రితమే తెలంగాణలో స్వతంత్ర కాంక్ష కోసం పోరువిత్తనాలు చల్లిన గొప్ప పోరాట యోధుడు గౌడ జాతిలో పుట్టడం మనకు గర్వకారణం 370ఏళ్ల క్రితమే పాపన్న విగ్రహాన్ని మరియు పాపన్న చరిత్రను లండన్ విక్టోరియా ఆల్బర్ట్ మ్యూజియంలో వారి యొక్క చరిత్రను గురించి పుస్తకాలు రాయడం మరియువిగ్రహం పెట్టడం గౌడ జాతికి గర్వకరణం కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని గౌడ జాతి బిడ్డలు రాజకీయంగా, ఉద్యోగ పరంగా, ఎదగాలని మాట్లాడారు. త్వరలోనే వనపర్తి జిల్లాలో ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంలో దేశంలోని ఎక్కడలేని విధంగా దాదాపు25 లక్షల పాపన్న విగ్రహనీ వనపర్తి నడిబడ్డులో పాలిటెక్నిక్ బంగ్లా ముందర ప్రతిష్టించడం జరిగినది,ఇది గౌడ జాతికి గర్వకారణంగా భావిస్తున్నాం త్వరలోనే విగ్రహావిష్కరణకు భారీ సంఖ్యలో జన సమైకరణ చేసి గౌడ జాతి ఆణిముత్యం గొప్పా పోరాట యోధుడు శ్రీశ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేస్తామని తెలియజేశారు.. వనపర్తి జిల్లా గౌడ సంఘం ముఖ్య లక్ష్యం వనపర్తి జిల్లాలో ఉన్న పేద విద్యార్థులకు మరియు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని ఎల్లవేళలాఎవరికీ ఏ ఆపద వచ్చిన వనపర్తి జిల్లా గౌడ సంఘం ముందు ఉంటుందని వారు హామీ ఇవ్వడం జరిగినది.వనపర్తి పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం ఐక్యత కోసం అందరం కలిసి ఉండాలని తెలియజేశారు మదనాపురం మండలం అధ్యక్షుడు మహదేవన్ గౌడ్ మాట్లాడుతూగౌడ కులస్తులు తారతమ్యం లేకుండా చిన్న పెద్ద లేకుండా బేసిజాలు పక్కకు పెట్టి అందరం కలిసి ఉండాలన్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ జిల్లా గౌడ సంఘం చాలా కష్టపడి ఎల్లప్పుడు కులం కోసం పనిచేస్తుంది కావున అందరం కులం కోసం పని చేయాలని చెప్పారు శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు నూతన కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు , రాజశేఖర్ గౌడ్, మాట్లాడుతూ గతంలో పెబ్బేరు మండలం కోసం బాగానే పనిచేశాను ఇప్పుడు ఏర్పడే కొత్త కమిటీ కూడా బాగా పనిచేయాలని వారికి అభినందనలు తెలియజేశారు .పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు ఎం శ్రీనివాస్ గౌడ్ ని ఎంపిక చేయడం జరిగిందిఇందులో భాగంగా కార్యనిర్వహణ అధ్యక్షులు జి నరసింహ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా జి రాఘవేంద్ర గౌడ్ ,ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ ,ఉమేష్ గౌడ్ కార్యనిర్వహణ కార్యదర్శులు ప్రభాకర్ గౌడ్ పి రాజు గౌడ్ కార్యదర్శి జి బలరాం గౌడ్,
కోశాధికారి ఎస్ రంగస్వామి గౌడ్ .
పెబ్బేరు మండల యువజన సంఘం
అధ్యక్షులు: అలవాల సాయి తేజ గౌడ్
కార్యనిర్వాహణా అధ్యక్షుడు నలికొండ మోహన్ గౌడ్,ఉపాధ్యక్షులు :భరత్ గౌడ్ రాకేష్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి ఎం నవీన్ గౌడ్ , కార్యదర్శి శివకుమార్ గౌడ్. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క గౌడ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తాముఇకార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుసశ్రీనివాస్ గౌడ్ అధ్యక్షులు. అక్కి శ్రీనివాస్ గౌడ్.జిల్లా సలహాదారులు మాలపల్లి రామన్న గౌడ్ మరియు రాములు గౌడ్ NRG , ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజ్ గౌడ్ ఆర్గనైజ్ సెక్రెటరీ అక్కల నరేందర్ గౌడ్ ,,మీడియా కన్వీనర్ పురేందర్ గౌడ్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బత్తుల వినోద్ గౌడు మదనాపూర్ మండల అధ్యక్షుడు మహదేవన్ గౌడ్ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మధుసూదన్ గౌడ్, వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడు వనపర్తి మండల యూత్ ప్రెసిడెంట్ గౌడ్ కాసిం గౌడ్ జిల్లా సలహాదారులు వెంకటేష్ గౌడ్ పార్థసారథి గౌడు, పెబ్బేరు మండల సొసైటీ అధ్యక్షుడు సైంధవ గౌడ్, బాల గౌడు బసవరాజు గౌడు వెంకటన్న గౌడ్, కొత్త కొత్త మండల గౌడ సభ్యులు ఆనంద గౌడ్, రాఘవేందర్ గౌడ్ రాజు గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**అక్షరవిజేత, మానకొండూర్:** రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకాల్లో దళిత సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ మేరకు ఎమ్మెల్యే ఆదివారం ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి కూడా ఉపకులపతుల నియామకాల్లో దళితులకు చోటు కల్పించలేదని ఆ లోటును భర్తీ చేయడమే కాకుండా దళితులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో దళిత జాతి గర్వపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి కోసం

**-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో -రూ.227.8 కోట్లు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**-నియోజకవర్గ ప్రజలకు తీరనున్న రోడ్ల కష్టాలు**



అక్షర విజేత, తాండూరు వికారాబాద్ జిల్లాలోని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక
చోరావతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 227.8 కోట్లను మంజూరు చేస్తూ జీవోలను జారీ చెసింది.

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రగతి పదానికి శ్రీకరంతో నియోజకవర్గంలోని బషీరాబాద్ నుండి కరణ్ కోట్ రోడ్డు (12 కిలోమీటర్లు)కు రూ.30 కోట్లు, మహబూబ్ నగర్ నుండి చించొలి మార్గంలోని ఫోర్ వే లైన్(4 కిలోమీటర్లు)కు రూ. 35 కోట్లు, తాండూరు నుండి వికారాబాద్ రోడ్డు(39 కిలో మీటర్లు)కు రూ.101 కోట్లు మంజూరు చేసింది.

అదేవిధంగా నియోజకవర్గంలోని బీటీ రోడ్లకు సీఆర్ఆర్(కన్స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్) కింద బొంకూరు రుక్మాపూర్ రోడ్డుకు రూ. 156లక్షలు, బండమీదిపల్లి %-% రొంపల్లి రోడ్డుకు రూ. 177లక్షలు, పీడబ్ల్యూడీ రోడ్ నుండి రుక్మాపూర్ రైల్వే స్టేషన్ వయా అన్నసాగర్ రోడ్డుకు రూ. 167లక్షలు మంజూరు చేసింది. దీంతో పాటు టెండర్ దశలో ఉన్న రోడ్లకు కూడా నిధులు మంజూరు అయ్యాయి. యాలాల మండలంలోని 9 పనులకు గాను రూ. 15.12 కోట్లు, బషీరాబాద్ మండల పరిధిలోని 4 పనులకు గాను రూ.6.20 కోట్లు, తాండూరు మండల పరిధిలోని 10 పనులకు గాను రూ.16.30 కోట్లు, పెద్దేముల్ మండలంలోని 16 పనులకు గాను రూ.19.18 కోట్లు మంజూరు చేసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసింది

**- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.**



అక్షరవిజేత, మానకొండూర్: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు ఆదివారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళన అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించారు
ఈ కార్యక్రమానికి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను రైతులకు రుణమాఫీ రైతుబంధు మహిళలకు రుణాలు కల్యాణ లక్ష్మి పెంపు పింఛన్ పెంపు తదితర హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు కొంతమందికి కూడా మొత్తం రుణమాఫీ కాలేదని ఆరోపించారు డిసెంబర్ నెల నుండి ఇస్తామన్న పింఛన్ల పెంపు రైతుబంధు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇంతవరకు వాటి జాడే లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్న ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల పెత్తనమే నడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రికి సరిగా అయిన అవగాహన లేక అభివృద్ధి పక్కన పెడుతున్నాడని అన్నారు. గ్రామీణ ప్రాంతాల రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను మరిచి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని కల్పించి ఎక్కడ రోడ్డుమీద బస్సులు కనబడే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పక్కనపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాన్ని నడిపిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి జాడ లేదని అన్నారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం మేము ఇది చేశాం అది చేశామని తప్ప ఆచరణలో ఏదీ లేని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు ప్రభుత్వం దిగివచ్చే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు ఎమ్మెల్సీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమారాధన నభూతోనభవిష్యత్

**-జె ఏ సి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు.**




అక్షర విజేత ఖమ్మం : నవంబర్ నెల 3వ తేదీన ఖమ్మం లో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన భోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని
టి జి ఇ జె ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కోరారు.
ఆదివారం
టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల ఉద్యోగుల సమ్మేళనం ప్రధాన్యత వివరించారు. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. వనబోజనాల కార్యక్రమంతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో సాం స్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ పరిసర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ నివాసాలని ఖమ్మం లో ఏర్పాటు చేసుకున్నందున కార్యక్రమానికి సుమారు
10 నుండి 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నట్టు వివరించారు.
అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్ ఉద్యోగాల్లో ఉన్న వారు వారి, వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.




# కోసినిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామంలో ఆదివారం బీజేపీ మండల ప్రధానకార్యదర్శి గౌత్రే వెంకటేష్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ హాజరై, పలువురికి సభ్యత్వాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నరేంద్ర మోదీ నేతృత్వాన్ని బలపరిచి, బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.!

**-ఎమ్మార్వో కమలాద్రి చారి!!**



అక్షర విజేత ,శివంపేట. శివంపేట మండలంలోని వివిధ గ్రామాల పట్టబద్ధులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని శివంపేట మండల తహసిల్దార్ కమలాద్రి చారి సూచించారు. త్వరలో జరగబోయే పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులు శివంపేట తహసిల్దార్ కార్యాలయంలో నవంబర్ 6 వ తేదీ వరకు ఓటు హక్కు కోసం దరఖాస్తు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈఅవకాశాన్ని మండలంలోని వివిధ గ్రామాల పట్ట బద్రులు వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు.

# మాజీ పిఏసిఎస్ చైర్మన్ నూకం రామారావుని, అభినందించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్..



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర
నిర్మల్ జిల్లా, బాసర, గ్రామంలోని, ఎత్తిపోతల ఇరిగేషన్ కోసం,రైతుల కోసం, రైతుల పడుతున్న బాధలను, స్థానిక మాజీ పిఏసిఎస్ చైర్మన్ నూకాం రామారావుని, బాసర రైతులు, వారు ఎదుర్కొంటున్న ఇరిగేషన్ యొక్క సమస్యలను రైతులు వివరించడంతో, అలాగే ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, రైతులకు సహాయం చేయవలసిందిగా, నూకం రామారావు కు చెప్పడంతో,ఆయన సొంత డబ్బులతో మోటార్ల మరమత్తుల కోసం డబ్బులు ఇవ్వడం జరిగింది, అనంతరం ఆ బిల్లును తిరిగి, ఆ రైతుకు ఇవ్వాలని ఎమ్మెల్యే గారు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ గారితో చెప్పడం జరిగింది, ఈ విషయం పై గ్రామస్తులు రైతులు నుకం రామారావు కు అభినందించడం జరిగింది.....

# సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బానోత్ రవి నాయక్ నియామకయి



అక్షర విజేత ఖమ్మం :- ఖమ్మం జిల్లా , కారేపల్లి మండలం , వెంకటయ్య తండా కు చెందిన బానోత్ రవి నాయక్ ను సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమిస్తూ నియమక పత్రాన్ని సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ అందజేశారు . క్రీడారంగంలో యువత ముందుండాలని మానసిక వికాసం కోసం ఇష్టంతో ఆడుతూ ఆరోగ్యం కాపాడుకుంటూ ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ , ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ , కార్యదర్శి సాయి నాయక్ , బానోతు , బాలాజీ , రాము , రమేష్ , రాజు , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకున్న జిల్లా ఎస్పీ- అఖిల్ మహాజన్.






**అక్షర విజేత వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకొన్న అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు.

వీరి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జీ రమేష్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్ ప్రోటోకాల్ ఇంచార్జ్ ఎడ్ల శివ సాయి ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ టౌన్ సిఐ వీరప్రసాద్ ఉన్నారు.

## జీవో 29 ఉపసహరించుకోవాలి.. సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి సంజయ్ లేఖ



**అక్షర విజేత తెలంగాణ** పంథాలు, పట్టింపులకు పోకుండా జీవో 29ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ సూచించారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనపై ఆయన సీఎం రేవంత్‌కు లేఖ కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. రేపు పరీక్షలని తెలిసి విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారంటూ అర్థం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులంతా మీ కుటుంబ సభ్యులుగా భావించి వారి ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలన్నారు. జీవో 29 కారణంగా గ్రూప్-1 పరీక్షల్లో 5,003 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అనర్హులయ్యారన్నారు.

563 పోస్టులకు గుండుగుత్తగా 1:50 చొప్పున అభ్యర్థులను ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వ్ పోస్టులని.. 29 జీవోతో ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వ్ అభ్యర్థులను సైతం రిజర్వ్ కేటగిరీలో చేర్చడం అన్యాయమన్నారు. ఈ జీవోతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులు 1:50 చొప్పున అర్హత సాధిస్తే.. ఓసీ వర్గాలు 1:65 శాతం మేరకు అర్హత సాధించారన్నారు. జీవో నెంబర్ 29 రాజ్యాంగ స్ఫూర్తికి రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకమన్నారు. గ్రూప్-1 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని.. గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయకుంటే ఆత్మహత్యే శరణ్యమని వాపోతున్నారన్నారు. 29 జీవోతో రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్ల వ్యవస్థనే రద్దు చేయబోతున్నారనే చర్చ మొదలైందని.. తక్షణమే 29 జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు ద్వారకాతిరుమల చిన వెంకన్న దర్శించనున్న రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్

### జె ఏ సి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు



**అక్షర విజేత ఖమ్మం :** నవంబర్ నెల 3వ తేదీన ఖమ్మం లో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన భోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

టి జి ఇ జె ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం

టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల ఉద్యోగుల సమ్మేళనం ప్రధాన్యత వివరించారు. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. వనబోజనాల కార్యక్రమంతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో సాం స్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ పరిసర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ నివాసాలని ఖమ్మం లో ఏర్పాటు చేసుకున్నందున కార్యక్రమానికి సుమారు 10 నుండి 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నట్టు వివరించారు.

అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్ ఉద్యోగాల్లో ఉన్న వారు వారి, వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

### ఇంచార్జీల నియామకం...

దీన్ని విజయ వంతం చేసేందుకు అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్టు చెప్పారు. అతిదుల స్వాగతం, పార్కింగ్, భోజనాలు, అతిథులకు వసతి, సంస్కృతిక విభాగం ఏర్పాట్లు, అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం, నాన్ వెజ్, పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టి అయన వివరించారు.

### నభూతోనభవిషత్...

ఖమ్మం లో సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం యావత్ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఏలూరి పేర్కొన్నారు. అన్ని డిపాట్టుమెంట్లు ఇందులో భాగస్వామ్యం అవుతునందున కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి ఉద్యోగులు కుటుంబాలతో పాటుగా హాజరావుటారని ఈ కారణాంముగా కార్యక్రమం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018 లో ఇలాంటి కార్యక్రమంలో విజయవంతమైందని అలాంటి కార్యక్రమం ఏడే ళ్ల తర్వాత జరుగుతోందని ఉద్యోగులంతా విజయవంతం చేయాలని అత్యంత పట్టుదలతో ఉన్నారని ఇది జిల్లా ఉద్యోగుల ఐక్యతకు నిదర్శననమని చెప్పారు... ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు కొణిదెన శ్రీనివాస్, జమ్మి ఎస్ జయపాల్, గుంటుపల్లి శ్రీనివాస్, కాస్తాల సత్యనారాయణ, ఎం వేలాద్రి, మల్లెల రవీంద్ర, రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, చందాకాని రమణ యాదవ్ , శ్రీధర్ సింగ్, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ, వల్లపు వెంకన్న, ఎర్రా రమేష్, పి నాగేశ్వరరావు, డాక్టర్ రత్నాకర్, దేవరకొండ సైదులు, మట్టా శ్రీను, కె కృష్ణారావు, విజయ్, శ్రీనివాసరావు, ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, రవిచంద్ర,ఆంజనేయులు, బిక్కునాయక్, వెంటేశ్వర్లు, వేణు, లలిత కుమారి, వీణా కుమారి, సుమమాలిని, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు...

## బీ.అర్.ఎస్ ధర్నాల పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా



**అక్షర విజేత ఖమ్మం :-** గత ప్రభుత్వం ఎగొట్టిన 7,600 కోట్లు రైతు బంధు మా ప్రభుత్వం చెల్లించింది.రైతు బంధు పేరు చెప్పి వ్యవసాయ యాంత్రీకరణ.. పంటల భీమా.. డ్రిఫ్ ఇరిగేషన్

పథకాలు అటకెక్కించారు.సాగులో లేని భూములకు ఐదు ఏళ్ళలో పాతిక వేల కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేసారు.వరి సాగితో ఉరి అని.. సన్నాలు సాగు చేయాలని.మొక్క జొన్న.. పత్తి వద్దని రైతాంగం ను మీ పాలనలో అయోమయం చేసారు.గత ప్రభుత్వం పచ్చి రొట్ట విత్తనాలు సబ్సిడీ చెల్లించక చేతులెత్తేస్తే ఈ ప్రభుత్వం బకాయిలు చెల్లించింది

ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్ట పోయిన రైతాంగం ను మీరు అధికారంలో ఉన్నపుడు ఎందుకు

పరామర్శించ లేదు

తెలంగాణ రైతాంగం బీ.అర్.ఎస్ పై విశ్వాసం లేకనే కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించారు.రైతులు ఆశీర్వాదం తో అధికారంలోకి వచ్చామన్న కృతజ్ఞత తో దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ చేశాం రైతు రుణమాఫీ...రైతుభరోసా...పంటలు భీమా వ్యవసాయ యాంత్రీకరణ పథకాల తో రైతు రాజ్యం కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి పాలనలో మొదటి పంట కాలంలోనే 27 వేలు కోట్లు రైతులు సంక్షేమం కోసం ఖర్చు పెట్టాం,సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ తో ఎకరాకు అదనంగా 8 నుంచి పది వేలు ఆదాయం తో రైతులు వాళ్ళ కాళ్ళ పైన వారు నిలబడేలా కాంగ్రెస్ పాలన,బీ.అర్.ఎస్ ధర్నాలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. రైతు సంక్షేమం కోసం బీ.అర్.ఎస్ రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మకమైన సలహాలు సూచనలు ఇవ్వాలి

వరంగల్ రైతు డిక్లరేషన్ వాగ్దానం అమలులో రాజీ పడేది లేదు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన సోనియమ్మ జన్మదినం డిసెంబర్ 9 నాటికి పూర్తి స్థాయి రైతు రుణమాఫీ,ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రైతాంగం యావత్ దేశానికే మార్గదర్శి గా నిలుస్తారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com